


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
జూలై 7, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## కాళేశ్వరం అవినీతిపై రేవంత్ మౌనం ఎందుకు

కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు ఆడుతున్నాయన్న రాంచందర్ రావు

జాతీయ డ్యాం భద్రతా సంస్థ హెచ్చరించినా మరమ్మతులు చేపట్టలేదని విమర్శ

హైడ్రా కేవలం పేదల ఇళ్లను టార్గెట్ చేస్తోందని మండిపాటు

## బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్



బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు

భగీరథ్‌కు బెయిల్ ఇవ్వొద్దని బాధితురాలి తరపు న్యాయవాది వాదన

సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని వివరణ

బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా అభియోగాలను సవరించినట్లు పోలీసుల వెల్లడి

నిందితుడు పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడని ప్రాసిక్యూషన్ వాదన


# అంతర్జాతీయ టూరిజం హబ్‌గా తెలంగాణ

### పర్యాటక రంగంపై సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష

- తెలంగాణను అంతర్జాతీయ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యం
- తారామతి బారాదరి, దుర్గం చెరువు అభివృద్ధికి ఆదేశాలు
- వికారాబాద్, వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధిపై దృష్టి
- మరిన్ని ఎకో పార్కులు, ఫ్యూచర్ సిటీలో అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టులు
- పురానాపూల్‌ను పర్యాటక కేంద్రంగా మార్చే ప్రతిపాదన



తెలంగాణను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ దిశగా ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యాటక శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. తారామతి బారాదరిని ప్రముఖ పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాలని, దుర్గం చెరువును - మిగతా 2వ పేజీలో



## అయోధ్య రామమందిర ప్రతిష్టను పునరుద్ధరించేందుకు చర్య

ముగ్గురు సభ్యుల కమిటీకి సీఈఓ ఎంపిక బాధ్యతలు

చంపత్ రాయ్ రాజీనామా ఆమోదం

తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా కృష్ణ మోహన్ నియామకం

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కీలక భేటీలో నిర్ణయాలు

# హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం రంగంలోకి ఉన్నతాధికారులు



### ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ చేపట్టిన ప్రాజెక్టుపై అధికారుల దృష్టి

### అనుమతులు లేవని స్పష్టం చేసిన ఇరిగేషన్ శాఖ

### నిర్మాణ స్థలాన్ని సంయుక్తంగా తనిఖీ చేసిన ఉన్నతాధికారులు

### విచారణ తర్వాత తదుపరి చర్యలు ఉంటాయని వెల్లడి

హైదరాబాద్ : హైదరాబాద్ నగరానికి తలమానికమైన హుస్సేన్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) పరిధిలో అక్రమ నిర్మాణం జరుగుతోందన్న ఆరోపణలపై అధికారులు దృష్టి సారించారు. నీటిపారుదల శాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండానే ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఓ నిర్మాణాన్ని చేపడుతోందని ఫిర్యాదులు రావడంతో సోమవారం ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక అల నేతృత్వంలోని బృందం నిర్మాణ స్థలాన్ని సంయుక్తంగా తనిఖీ చేసింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి తమ శాఖ నుంచి ఎటువంటి అనుమతులు జారీ చేయలేదని నీటిపారుదల శాఖ స్పష్టం చేయడంతో ఈ తనిఖీలు చేపట్టారు. ప్రస్తుతం నిర్మాణానికి సంబంధించిన అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, పూర్తిస్థాయి విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలో చేపట్టే నిర్మాణాలపై ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. హైదరాబాద్ నగరానికి చారిత్రక, పర్యావరణ వారసత్వంగా ఉన్న హుస్సేన్ సాగర్‌ను సంరక్షించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.




## లంక జైల్లో గ్యాంగ్ వార్

26 మంది మృతి! మత్తుమందుల వ్యవహారమే కారణం?

పోలీసుల తుపాకులు లాక్కొన్న ఖైదీలు



## యుద్ధవిమానాలు తోడ్కొని రాగా..

ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతున్న ఇండోనేసియా అధ్యక్షుడు సుబియంతో

ఇండోనేసియా గగనతలంలో ప్రధాని మోదీకి అరుదైన గౌరవం

ఎయిర్‌పోర్ట్‌లో సాదర స్వాగతం పలికిన ఆ దేశాధ్యక్షుడు సుబియంతో

# కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో 250 మంది నిరుపేద పిల్లలకు ప్రసాద వితరణ

### కుమారి జశ్వితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన- అనాధ పాఠశాల విద్యార్థులు- సమితి సభ్యులు





వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో కుమారి జశ్విత జన్మదినం సందర్భంగా అనాధ పాఠశాల విద్యార్థులకు అల్పాహార సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రసాద వితరణ కార్యక్రమంలో 250 మందికి పైగా అనాధ మరియు నిరుపేద పిల్లలు కు రుచికరమైన అల్పాహారాన్ని అందించారు. ప్రసాద వితరణ అనంతరం కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ కబీర్ కుమార్ అగర్వాల్ తో పాటు సమితి సభ్యులు, పాఠశాల విద్యార్థులు జశ్విత తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ క్రమశిక్షణతో పెరుగుతూ ఉన్నత విద్యను అభ్యసిస్తూ తల్లిదండ్రులకు గురువులకు, సమాజానికి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు

# ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు..

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిది జులై 6

భారతదేశ ఆణిముత్యం, విద్యావేత్త, గొప్ప జాతీయ వాది, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలు పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ కలకత్తాలో జన్మించిన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ గొప్ప విద్యావంతుడని తన 33 సంవత్సరాల వయసులోనే కలకత్తా విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సర్ గా నియమితులై ప్రపంచ రికార్డు సృష్టించాడని అన్నారు. 1939లో అఖిలభారత హిందూ మహాసభలో చేరి అధ్యక్షుడిగా పనిచేసి స్వాతంత్రానంతరం ఏర్పడిన నెహ్రూ ప్రభుత్వంలో భారీ పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేశారని అన్నారు. రాజ్యాంగ రచన సమయంలో భారత రాజ్యాంగంలో 370 ఆర్టికల్ పొందుపరచడాన్ని వ్యతిరేకిస్తూ ఏక్ దేశ్ మే దో విధాన్ ధో ప్రధాన్ దో నిషాన్ నహి చలేగా అంటూ నినదించి దేశ సమగ్రత కోసం పర్మిట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఎలాంటి అనుమతి లేకుండా 1953లో జమ్మూ కాశ్మీర్ లోకి ప్రవేశించారని అప్పటి జమ్ము కాశ్మీర్ ప్రభుత్వం శ్యాం ప్రసాద్ ముఖర్జీ ని ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అరెస్టు చేసి జైల్లో నిర్బంధించిందని అన్నారు. జైలు జీవితంలో ఉన్న ముఖర్జీ అనుమానాస్పద స్థితిలో మరణించారని వారి మరణం ఇప్పటికీ ఒక మిస్టరీ గాని ఉందన్నారు. అందువలన వారి మరణాన్ని బలిదానం దివస్ గా జరుపుకుంటున్నామని అన్నారు. 1950లో నెహ్రూ - లియాఖత్ మధ్యన జరిగిన ఒప్పందాన్ని భారతదేశానికి కీడు చేసేదిగా ఉందని దీనివల్ల భారతీయుల్లో అభద్రతాభావం ఏర్పడుతుందని వ్యతిరేకించి తన మంత్రి పదవికి



రాజీనామా చేసి 1951 లో హిందూ వాద రాజకీయ పార్టీగా భారతీయ జన సంఘ్ పార్టీని స్థాపించారని అన్నారు. రెండోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించాక 370 ఆర్టికల్ రద్దు చేసి డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారికి అసలైన నివాళిగా అర్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, ఉపాధ్యక్షుడు మ్యాదరి అశోక్ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏలేటి నరేందర్ రెడ్డి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పిండేరు భానుప్రియ, గుంటుక సదాశివ, దళిత మూర్చ జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్, జిల్లా నాయకులు కస్తూరి సత్యం, జగిత్యాల అర్బన్ రూరల్ అధ్యక్షులు రామ్ రెడ్డి, రమేష్, బీజేపీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కొక్కు గంగాధర్, ఆముద రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు అదనపు వయోపరిమితి, గ్రేస్ మార్కులు కల్పించాలి: కేకే కమిటీకి విద్యార్థి జేఏసీ వినతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 6: ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని కోరుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ విద్యార్థి జేఏసీ నాయకులు కేకే కమిటీ చైర్మన్ కే. కేశవరావుకు వినతిపత్రం సమర్పించారు. హైదరాబాద్‌లోని అమరజ్యోతి వద్ద నిర్వహించిన సమావేశంలో వారు తమ డిమాండ్లను కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లలో తెలంగాణ ఉద్యమకారులకు ఐదు గ్రేస్ పాయింట్లు కేటాయించడంతో పాటు, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు కల్పిస్తున్నట్లే అదనంగా ఐదేళ్ల వయోపరిమితి సడలింపు కూడా ఉద్యమకారులకు వర్తింపజేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడిని గుర్తించి, ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్య, వైద్య రంగాల్లో ఉద్యమకారులకు 80 శాతం రాయితీ కల్పించాలని, నిరుద్యోగ ఉద్యమకారులకు 98 శాతం సబ్సిడీతో, షూరిటీ అవసరం లేకుండా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే ప్రత్యేక పథకాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేకే కమిటీ కాలయాపన చేయకుండా ఆరు నెలల్లో ఎన్నికల హామీల అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ విద్యార్థి జేఏసీ నాయకులు దేశగాని



సాంబశివ గౌడ్, అనంతుల మధు, రవి నాయక్, బొమ్మ హనుమంతు, నెహ్రు, లోకేష్, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో కోళ్ల ఫారాల దుర్వాసనతో ప్రజల విలవిల

**ఈగల బెడదతో పంటలు దెబ్బ.. పశువులు రోగాల బారిన**
**కోళ్ల ఫారాల దుర్వాసనతో గ్రామంలో జీవనం దుర్భరం**
**ఈగల బెడదతో పంటలకు భారీ నష్టం**
**పశువులు అనారోగ్యం.. పాల ఉత్పత్తి తగ్గిందని రైతుల ఆవేదన**
**ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు**
**ఫారాల యజమానులపై ఆరోపణలు**
**చర్యలు తీసుకోకపోతే ఆందోళనకు సిద్ధమని గ్రామస్థుల హెచ్చరిక**

చింతపల్లి, జూలై 06 వార్త మిర్రర్



చింతపల్లి మండలంలోని ఉమ్మంతాలపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న జరుకుల తండా ప్రజలు కోళ్ల ఫారాల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫారాల నుంచి వెలువడుతున్న దుర్వాసన, ఈగలు, దోమల బెడదతో గ్రామంలో జీవనం దుర్భరంగా మారిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

### దుర్వాసనతో గ్రామస్తుల అవస్థలు

గ్రామానికి సమీపంలో ఉన్న కోళ్ల ఫారాల నుంచి ప్రతిరోజూ సాయంత్రం తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోందని, దీంతో ఇళ్ల బయటకు రావడానికే ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు శ్వాసకోశ సమస్యలు, అలెర్జీలు, జ్వరాలతో బాధపడుతున్నారని పేర్కొన్నారు.

### ఈగలతో పంటలకు భారీ నష్టం

కోళ్ల ఫారాల నుంచి వచ్చే ఈగల కారణంగా వరి, కూరగాయలు తదితర పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలపై ఈగలు విపరీతంగా చేరడంతో దిగుబడి తగ్గి వేలాది రూపాయల నష్టం వాటిల్లుతోందని చెప్పారు.



### పశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం

ఈగలు, దోమల కారణంగా పాలిచ్చే ఆవులు, గేదెలు అనారోగ్యానికి గురవుతున్నాయని రైతులు తెలిపారు. పశువులు సరిగా మేత తీసుకోకపోవడంతో పాల ఉత్పత్తి తగ్గిపోతోందని, చర్మవ్యాధులు, జ్వరాలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

### ఫిర్యాదులు చేసినా స్పందన లేదని ఆరోపణ

ఈ సమస్యపై పలుమార్లు కోళ్ల ఫారాల యజమానులకు, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆరోపించారు. వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, దుర్వాసన నియంత్రణ, ఈగలు-- దోమల నివారణ చర్యల్లో ఫారాల యజమానులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు.

### తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్:::::

కోళ్ల ఫారాల యజమానులు మానవతా దృక్పథంతో వ్యవహరించి దోమలు, ఈగల నివారణ మందులు పిచికారీ చేయాలని, వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని, దుర్వాసన నియంత్రణకు వెంటనే చర్యలు చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.



### పరిష్కారం లేకుంటే ఆందోళన హెచ్చరిక:::::::

రోజురోజుకూ పరిస్థితి మరింత విషమంగా మారుతోందని, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి జరుకుల తండా ప్రజలు, రైతులను ఈ సమస్య నుంచి గట్టెక్కించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే గ్రామస్థులంతా కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.





## సంధ్యారాణి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన- వారాహి రియల్ ఎస్టేట్ అధినేత డా, నాటి మల్లేష్ గౌడ్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

హయత్ నగర్ ప్రముఖ వ్యాపారవేత్త సంధ్యారాణి జన్మదిన వేడుకల్లో పాల్గొని వారిని శాలువాతో సత్కరించి, స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారాహి రియల్ ఎస్టేట్ అధినేత డాక్టర్ నాటి మల్లేష్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ ప్రతి పుట్టినరోజు సుఖసంతోషాలతో జరుపుకోవాలని మీరు ఎంచుకున్న లక్ష్యాలను నెరవేర్చుకుంటూ ఉన్నత శిఖరాలను అవరోదించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గుండు మల్లేష్ గౌడ్, బొడిగె బాబు గౌడ్, గుండు మనోజ్ గౌడ్, హర్షిని గౌడ్, అంతటి ప్రణీత్ గౌడ్ తదితరులు సంధ్యారాణి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు



## ఘనంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 6జగిత్యాల జిల్లా రాయికల్ మండలశీ కిష్టంపేట లో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి, మిటాయిలు పంచి, ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని దింతో జగిత్యాల నియోజకవర్గంలో ఎక్కడ లేని అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల అంజయ్య గౌడ్, వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, మాజీ ఫాక్స్ డైరెక్టర్, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న కార్యదర్శి కి ఆత్మీయ వీడ్కోలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 6

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వడ్డెర కాలనీ ( శివాజీ నగర్) గ్రామం నుండి బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి వెల్ది దివ్య జ్యోతికి సోమవారం సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్, పాలకవర్గం, గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అమీర్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్, గ్రామస్తులు మాట్లాడుతూ దివ్య జ్యోతి గ్రామ అభివృద్ధికి చేసిన కృషి ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. నూతన పంచాయతీ కార్యదర్శి అమీర్ ను గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్, ఉప సర్పంచ్ బోదాసు రాజేష్, వార్డు సభ్యులు బోదాసు లక్ష్మి, వెంకటి, సూర మాధురి, మురళి, పల్లపు అశోక్, బోదాసు రాజేశ్వరి, రాజారెడ్డి, పల్లపు వెంకట్, బోదాసు వెంకవ్వ, రాజయ్య, బోదాసు లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్ మన్నెగుండ్ల వెంకమ్మ-నర్సయ్య, ప్రధానోపాధ్యాయులు బేతి మోహన్, ఉపాధ్యాయులు నవ్యశ్రీ, కారోబార్ జలంధర్, అంగన్వాడీ బియ్యని సుజాత, ఆశవర్కర్ సుమలత, గ్రామ పెద్దలు అల్లెపు గంగాధర్, దేవల్ల నర్సయ్య, వివోఏ రోజా, మహిళా సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ మహంకాళి జిల్లా మాజీ కార్యదర్శి వీరన్నకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 6: బీజేపీ మహంకాళి జిల్లా మాజీ కార్యదర్శి వీరన్న జన్మదిన వేడుకలు తార్నాకలోని శ్రీకర అపార్ట్‌మెంట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు కొన్నె సంపత్ రజక్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వీరన్నకు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి వీరన్న అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ సాయి, గడ్డం మణి గౌడ్, చరణ్ రాజు, పొలాస నరేష్, వాసు, లడ్డూ మురళి, సాయి నాయుడు, చింటూ, ఫణి, శ్యామ్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వీరన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# డిపిఆర్ఓ స్వర్ణలతపై ప్రజావాణిలో ఫిర్యాదు

### ప్రైవేటు వ్యక్తులతో విచారణ తప్పే : కలెక్టర్
### విచారణ చేసి చర్యలు తీసుకుంటాం
### మంజూరైన అక్రిడేషన్లను ఆపే ప్రసక్తే లేదు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, వార్త మిర్రర్, జూలై 6 :మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిని స్వర్ణలత వ్యవహార శైలిపై సోమవారం పలువురు జర్నలిస్టులు కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి ఫిర్యాదు చేశారు. జిల్లాలో ఉన్న ఆన్ ఎంప్యానల్ పత్రికల కార్యాలయాలకు ప్రైవేట్ వ్యక్తులను పంపించి విచారణ చేయించడంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి అర్హులందరికీ అక్రిడిటేషన్ల ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.జిల్లాలో మంజూరైన అక్రిడిటేషన్ల సంబంధిత జర్నలిస్టులకు అంద జేయడంలో జరుగుతున్న జాప్యంపై ఫిర్యాదు చేశారు. అక్రిడిటేషన్ల ఇచ్చిన వారికి బస్సు పాసులు అప్రూవల్ చేయడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో 252 ప్రకారమే అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల మంజూరు చేయడం జరిగిందని, జర్నలిస్టులకు ఇవ్వడంలో చిన్న చిన్న కారణాలు చూపిస్తూ డిపిఆర్ఓ స్వర్ణలత కార్డులు అందజేయడం లేదని వివరించారు.కలెక్టర్ సానుకూలంగా స్పందించి అర్హులందరికీ అక్రిడిటేషన్ల ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ నాయకులు మెరుగు చంద్రమోహన్, బెలిదే అశోక్ గుప్తా, ముత్యం ముఖేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాల చెరువు పరిరక్షణకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 06 :- మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్పేట్ సర్కిల్, మీర్పేట్ డివిజన్ పరిధిలోని మంత్రాల చెరువులో విస్తారంగా పేరుకుపోయిన గుర్రపు డెక్క (వాటర్ హైసింథ్) కారణంగా దుర్వాసన వెదజల్లుతూ స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, చెరువులో గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, చెరువులో గుర్రపు డెక్కను పూర్తిగా తొలగించి, భవిష్యత్తులో మురికి నీరు చెరువులోకి చేరకుండా అధికారులు శాశ్వత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువుల పరిరక్షణ ప్రజారోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు.అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో కోట్ల రూపాయలతో అందంగా అభివృద్ధి చేసిన చెరువులు నేడు ప్రభుత్వ నిర్లక్ష్యంతో మురికికూపాలుగా మారుతున్నాయి. కేసీఆర్ పేరు చెరిపివేయాలనే ప్రయత్నాలు ఎంత చేసినా, ఆయన చేసిన అభివృద్ధిని ప్రజలు ఎప్పటికీ మరవరు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారుఅని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అర్కల భూపాల్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్,అనిల్ యాదవ్, అర్కల కామేష్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, రాజ్ కుమార్, మదారి రమేష్, శీను నాయక్, గోపి యాదవ్, ప్రభాకర్ రెడ్డి, అవినాష్ , వీర రాఘవరెడ్డి, సునీత బాలరాజ్, పంతంగి మాధవి, బిందు, నిర్మలారెడ్డి తదితరులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలు స్ఫూర్తిగా సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలి





సికింద్రాబాద్, జూలై 6 వార్త మిర్రర్ : భారత మాజీ ఉపప్రధాని, దళిత ఉద్యమ నేత బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా లాలాపేట డివిజన్ పరిధిలోని ఇసుకబావి ప్రాంతంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి, ముఖ్యంగా సామాజిక న్యాయం, దళితుల సాధికారత, సమానత్వం కోసం చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం ఆయన జీవితాంతం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన సేవా మార్గాన్ని అనుసరిస్తూ సమాజంలో సమాన అవకాశాలు, సామాజిక న్యాయం సాధనకు కట్టుబడి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెల్లి నగరాజు గౌడ్, స్థానిక నాయకులు సునీల్ ముదిరాజ్, రాజలింగం, నాగేశ్వరరావు గౌడ్, మల్లికార్జున్, స్టాలిన్, వేణుగోపాల్ రెడ్డి, వంజరి వెంకటేష్, నాగు, కృష్ణస్వామి, మంత్రి వినోద్, బన్నీ, డెంజిల్, వనజ, గాయత్రి, పద్మ, లతతో పాటు స్థానిక సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వానికి ప్రతీక డా. బాబు జగ్జీవన్‌రామ్: స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 6: భారత మాజీ ఉపప్రధాని, దళిత ఉద్యమ నాయకుడు డా. బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా శాంతినగర్‌లో స్వేరోస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు.ఈ సందర్భంగా స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను మాట్లాడుతూ, డా. బాబు జగ్జీవన్‌రామ్ సామాజిక సమానత్వానికి, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, రాజ్యాంగ విలువల పరిరక్షణ, సమాన అవకాశాల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్వామి, సుధాకర్, వీరబాబు, మురళి, శ్రీనివాస్, అరవింద్, కోటి, రఘురాం, వెంకటేష్‌తో పాటు స్వేరోస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ చూపిన సేవా మార్గం భావితరాలకు స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.

# ముందు ఆర్టీసీ విలీనం.. తర్వాతే ఎన్నికలు: రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 6: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ)లో యూనియన్ ఎన్నికలకు ముందు ప్రభుత్వ విలీన ప్రక్రియను పూర్తి చేసి, చట్టం నెం. 07 ఆఫ్ 2023ను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) అనుబంధ బహుజన వర్కర్స్ యూనియన్ (బీడబ్ల్యూయూ) ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం షోయబ్ హాల్‌లో జరిగిన ఈ సమావేశానికి ఆర్టీసీలోని పలు ట్రేడ్ యూనియన్లు, అసోసియేషన్ల ప్రతినిధులు, సీనియర్ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సాజిద్ మహమ్మద్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఆర్టీసీ కార్మికుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడానికి అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, గవర్నర్ ఆమోదంతో చట్టం నెం. 07 ఆఫ్ 2023గా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ, ఇప్పటి వరకు ప్రభుత్వం "అపాయింటెడ్ డే" ప్రకటించి విలీన ప్రక్రియను పూర్తి చేయకపోవడం బాధాకరమన్నారు. అలాంటి పరిస్థితిలో యూనియన్ ఎన్నికల నిర్వహణ చట్టస్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశానికి హాజరైన వివిధ యూనియన్లు, అసోసియేషన్లు కార్మికుల ప్రయోజనాల దృష్ట్యా "ముందు విలీనం -- తర్వాత ఎన్నికలు" అనే అభిప్రాయంతో ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న జేఏసీ తమ అధికారిక అభిప్రాయాన్ని వెల్లడించేందుకు గడువు కోరిన నేపథ్యంలో, ఈ నెల 8న ఉదయం 10 గంటలకు మరో సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం ఆర్టీసీలో యూనియన్ ఎన్నికలు నిర్వహించవద్దని కోరుతూ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించనున్నట్లు వెల్లడించారు.సమావేశంలో పాల్గొన్న వివిధ ట్రేడ్ యూనియన్లు, అసోసియేషన్ల ప్రతినిధులు, సీనియర్ నాయకులకు బహుజన వర్కర్స్ యూనియన్ కృతజ్ఞతలు తెలిపింది. కార్మికుల హక్కుల పరిరక్షణ, ఆర్టీసీ ప్రభుత్వ విలీనం, చట్టం నెం. 07 ఆఫ్ 2023 అమలు కోసం అవసరమైతే ప్రజాస్వామ్యబద్ధ ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు యూనియన్ స్పష్టం చేసింది.



## మియాపూర్ మంగళవారం సంతకు అధికారిక అనుమతి...


మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్ మంగళవారం సంత నిర్వహణకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సీ ఎమ్ సీ నుంచి అధికారిక అనుమతి లభించింది. రేపటి నుంచి ప్రతి మంగళవారం సంత అధికారిక అనుమతులతో యథావిధిగా నిర్వహించబడుతుంది.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి , కంటెస్టెడ్ ఎమ్మెల్యే,రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ , సీఎంసీ కమిషనర్ సృజన , సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ మార్కెట్ కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.ఈ కార్యక్రమంలో బోయిని మహేష్ యాదవ్, అడ్వకేట్ కిషోర్ యాదవ్, లక్ష్మణ్, రాధాకృష్ణ యాదవ్, గణేష్ ముదిరాజ్, దేవేందర్ గారు, మార్కెట్ కమిటీ సభ్యులు, వ్యాపారులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## రైతుకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు --రైతు సంక్షేమమే రాష్ట్ర సంక్షేమం... సబితా ఇంద్రారెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 06 :- మహేశ్వరం నియోజకవర్గం, కందుకూరు మండలం, సార్లరావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పోతుబండ తండాలో ఫోర్త్ సిటీ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులను పరామర్శించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రైతులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అభివృద్ధి పేరుతో రైతుల భూములను సేకరిస్తే వారికి న్యాయమైన నష్టపరిహారం వెంటనే అందించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి అన్యాయానికి గురికాకుండా లిరీ-సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి రైతుకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే, బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ఉద్యమించి, వారి హక్కుల కోసం పోరాడుతుందని సబితమ్మ హెచ్చరించారు.తదనంతరం మంగళ్లిగడ్డ తండాలో రైతులు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచులు ప్రవీణ్ నాయక్, గోవర్ధన్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీ నరసింహ రెడ్డి, మన్నే జయేందర్ ముదిరాజ్, సురసాని సురేందర్ రెడ్డి, దేవరశెట్టి చంద్రశేఖర్, మేఘనాథ్ రెడ్డి, తాండ్ర ఇందిరా--దేవేందర్, కాకి ఇందిరా--దశరథ ముదిరాజ్, దామోదర్ గౌడ్, ప్రకాష్ రెడ్డి, పొట్టి ఆనంద్, దేవీలాల్, బ్రాహ్మణపల్లి జ్యోతి--చంద్రశేఖర్, గుండాల సురేష్, పొన్నం అంజయ్య, బేగర్ కంచ సర్పంచ్ వెంకటేష్ నాయక్, ఉపసర్పంచ్ శివ ముదిరాజ్, కురుమిద్ద గ్రామ సర్పంచ్ నీలం శ్రీవిద్య--శ్రీరాములు ముదిరాజ్, తేరేటి రాజు ముదిరాజ్, అరుణ్ తదితరులు, అలాగే పెద్ద సంఖ్యలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

## పురోహిత వ్యవస్థలోనూ కాలానుగుణ సంస్కరణలు అవసరం: డా. జితేందర్ రావు తనుగుల



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 6: భారతీయ సనాతన ధర్మంలో అర్చకులు, పురోహితులు ఆధ్యాత్మిక సంప్రదాయాల పరిరక్షకులని, వారి సేవల వల్లే వేలాది ఏళ్లుగా భారతీయ సంస్కృతి, వేద సంప్రదాయం సజీవంగా కొనసాగుతోందని తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీవైజేఎఫ్) అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ డా. జితేందర్ రావు తనుగుల పేర్కొన్నారు. కాలానుగుణంగా సమాజ అవసరాలకు అనుగుణంగా పురోహిత వ్యవస్థలో కూడా నిర్మాణాత్మక సంస్కరణలను పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.దేవాలయ అర్చక వ్యవస్థలో గతంలో అమలైన శిక్షణ, అర్హతలు, సేవా ప్రమాణాలు, పరిపాలనా పారదర్శకత వంటి సంస్కరణలు వ్యవస్థను మరింత బలోపేతం చేశాయని ఆయన తెలిపారు. వాటి ఫలితంగా భక్తుల్లో విశ్వాసం పెరగడంతో పాటు దేవాలయ సేవల నాణ్యత కూడా మెరుగుపడిందన్నారు.అదే తరహాలో పురోహిత వ్యవస్థలోనూ వివాహాలు, ఉపనయనాలు, గృహప్రవేశాలు, శాంతి హోమాలు, శ్రాద్ధకర్మలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో శాస్త్రపాండిత్యంతో పాటు సేవాభావం, సమయపాలన, పారదర్శకత, వినయం, ప్రజలతో సౌహార్దపూర్వక వ్యవహారం వంటి అంశాలకు అధిక ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.నేటి యువతకు ఆచారాల వెనుక ఉన్న ఆధ్యాత్మిక, శాస్త్రీయ, సాంస్కృతిక విశిష్టతను సులభమైన భాషలో వివరించే సామర్థ్యం ప్రతి పురోహితునికి ఉండాలని సూచించారు. ఆధునిక సమాజంతో అనుసంధానం కోసం నిరంతర శిక్షణ, అధ్యయనం, సేవా ప్రమాణాల రూపకల్పన వంటి అంశాలపై దృష్టి సారిస్తే సనాతన ధర్మంపై యువతలో మరింత అవగాహన, ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు.సంస్కరణలు అంటే సంప్రదాయాలను మార్చడం కాదని, వాటి మూలసారాన్ని పరిరక్షిస్తూ వ్యవస్థను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా, ప్రజలకు చేరువగా తీర్చిదిద్దడమే లక్ష్యమని డా. జితేందర్ రావు స్పష్టం చేశారు. అర్చక వ్యవస్థలో జరిగిన సానుకూల మార్పుల మాదిరిగానే పురోహిత వ్యవస్థలోనూ శాస్త్రవేత్తలు, పీఠాధిపతులు, ఆగమ పండితులు, పురోహిత సంఘాలు, భక్తులు కలిసి విస్తృత చర్చలు జరిపి కాలానుగుణ సంస్కరణల దిశగా అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.ధర్మం శాశ్వతమైనదేనని, అయితే ధర్మాన్ని ప్రజలకు చేరవేసే విధానాలు కాలానికి అనుగుణంగా మరింత సమర్థవంతంగా మారాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సంస్కరణలను వ్యక్తులపై విమర్శగా కాకుండా, వ్యవస్థను మరింత గౌరవప్రదంగా, విశ్వసనీయంగా, ప్రజలకు చేరువ చేసే నిర్మాణాత్మక ప్రక్రియగా చూడాల్సిన అవసరం ఉందని డా. జితేందర్ రావు తనుగుల పేర్కొన్నారు.



## యాదగిరిగుట్ట దేవస్థానం డైరెక్టర్‌గా పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ నియామకం.. బండారి కుటుంబాన్ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జులై 6 ..లాలాపేటకు చెందిన బండారి వారి ఆడపడుచు మాజీ కౌన్సిలర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యురాలిగా నియమితులవడం పట్ల స్థానిక యాదవ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారి గణేష్ యాదవ్ ఆమె నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కనక యాదవ్, రాజు యాదవ్, బి. అనిల్ యాదవ్ తదితరులు పాల్గొని బండారి కుటుంబ సభ్యులను అభినందించారు. పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ నియామకం యాదవ సమాజానికి గౌరవకారణమని, ఆమె దేవస్థానం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మీరు తింటున్న నెయ్యి మంచిదేనా?..
# ఇలా చెక్ చేస్తే 2 నిమిషాల్లో నిజం తెలిసిపోతుంది!



నెయ్యిలో కూడా కొంతమంది లాభాల కోసం చవక నూనెలు, వనస్పతి, ఇతర కొవ్వు పదార్థాలు కలుపుతున్నారు. ఇలాంటి కల్తీ నెయ్యి తినడం వల్ల ఆరోగ్యానికి హాని కలిగే అవకాశం ఉంది. అందుకే మనం వాడుతున్న నెయ్యి నిజంగా స్వచ్ఛమైనదేనా అనే విషయం తెలుసుకోవడం చాలా ముఖ్యం. నెయ్యి అంటే రుచి, సువాసన, ఆరోగ్యం అనే మూడు విషయాలు వెంటనే గుర్తుకు వస్తాయి. భారతీయ వంటల్లో నెయ్యికి ప్రత్యేక స్థానం ఉంది. పప్పు, చపాతీ, ఖిచిడీ, హల్వా వంటి ఎన్నో వంటకాలు నెయ్యి లేకుండా పూర్తి కావు. అందుకే దాదాపు ప్రతి ఇంట్లో నెయ్యి తప్పనిసరిగా ఉంటుంది. అయితే ఇటీవలి కాలంలో ఆహార పదార్థాల్లో కల్తీ ఎక్కువగా జరుగుతోంది. నెయ్యిలో కూడా కొంతమంది లాభాల కోసం చవక నూనెలు, వనస్పతి, ఇతర కొవ్వు పదార్థాలు కలుపుతున్నారు. ఇలాంటి కల్తీ నెయ్యి తినడం వల్ల ఆరోగ్యానికి హాని కలిగే అవకాశం ఉంది. అందుకే మనం వాడుతున్న నెయ్యి నిజంగా స్వచ్ఛమైనదేనా అనే విషయం తెలుసుకోవడం చాలా ముఖ్యం నెయ్యి అంటే రుచి, సువాసన, ఆరోగ్యం అనే మూడు విషయాలు వెంటనే గుర్తుకు వస్తాయి. భారతీయ వంటల్లో నెయ్యికి ప్రత్యేక స్థానం ఉంది. పప్పు, చపాతీ, ఖిచిడీ, హల్వా వంటి ఎన్నో వంటకాలు నెయ్యి లేకుండా పూర్తి కావు. అందుకే దాదాపు ప్రతి ఇంట్లో నెయ్యి తప్పనిసరిగా ఉంటుంది. అయితే ఇటీవలి కాలంలో ఆహార పదార్థాల్లో కల్తీ ఎక్కువగా జరుగుతోంది. నెయ్యిలో కూడా కొంతమంది లాభాల కోసం చవక నూనెలు, వనస్పతి, ఇతర కొవ్వు పదార్థాలు కలుపుతున్నారు. ఇలాంటి కల్తీ నెయ్యి తినడం వల్ల ఆరోగ్యానికి హాని కలిగే అవకాశం ఉంది. అందుకే మనం వాడుతున్న నెయ్యి నిజంగా స్వచ్ఛమైనదేనా అనే విషయం తెలుసుకోవడం చాలా ముఖ్యం. కల్తీ నెయ్యి అంటే స్వచ్ఛమైన పాలతో తయారైన నెయ్యిలో ఇతర చవక పదార్థాలను కలపడం లేదా వాటితో పూర్తిగా తయారు చేయడం. ఇందులో వనస్పతి నెయ్యి, హైడ్రోజనేటెడ్ ఫ్యాట్స్, చవక వంట నూనెలు వంటి పదార్థాలను ఉపయోగిస్తారు. ఇలా చేయడం వల్ల తయారీ ఖర్చు తగ్గుతుంది కానీ నెయ్యి నాణ్యత, పోషక విలువలు తగ్గిపోతాయి. పైకి చూస్తే అసలు నెయ్యిలానే కనిపించడంతో చాలా మంది వినియోగదారులు మోసపోతుంటారు. ఈ కల్తీని గుర్తించడానికి భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల సంస్థ (ఖీూూూ×) ఒక సులభమైన పరీక్షను సూచించింది. ఈ పరీక్ష ద్వారా నెయ్యిలో వనస్పతి లేదా ఇతర కల్తీ పదార్థాలు ఉన్నాయో లేదో తెలుసుకోవచ్చు. ముందుగా ఒక టెస్ట్ ట్యూబ్‌లో ఒక మిల్లీలీటర్ కరిగించిన నెయ్యి తీసుకోవాలి. అందులో ఒక మిల్లీలీటర్ సాంద్ర హైడ్రోక్లోరిక్ యాసిడ్ కలపాలి. తర్వాత అర టీస్పూన్ చక్కెర వేసి రెండు నిమిషాల పాటు బాగా కలిపి కొద్దిసేపు అలాగే ఉంచాలి. నెయ్యి పూర్తిగా స్వచ్ఛంగా ఉంటే ఎలాంటి రంగు మార్పు కనిపించదు. కానీ నెయ్యిలో వనస్పతి లేదా ఇతర కల్తీ పదార్థాలు కలిపి ఉంటే యాసిడ్ పొర గులాబీ లేదా ఎరుపు రంగులోకి మారుతుంది. అలాంటి రంగు మార్పు కనిపిస్తే ఆ నెయ్యిలో కల్తీ జరిగి ఉండే అవకాశం ఉందని అర్థం. ఈ రంగు ఎందుకు మారుతుందంటే, హైడ్రోక్లోరిక్ యాసిడ్ చక్కెరతో రసాయన చర్య జరిపి ఫర్ఫ్యూరల్ (ఖీబతీటబతీఖశ్రీ) అనే సమ్మేళనాన్ని తయారు చేస్తుంది. ఈ సమ్మేళనం వనస్పతి నెయ్యి లేదా నువ్వుల నూనెలో ఉండే కొన్ని పదార్థాలతో చర్యకు లోనై గులాబీ లేదా ఎరుపు రంగును ఏర్పరుస్తుంది. అందువల్ల ఈ పరీక్ష ద్వారా కల్తీని గుర్తించే అవకాశం ఉంటుంది కల్తీ నెయ్యిని ఎక్కువకాలం తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఇందులో ఉపయోగించే చవక నూనెలు, కృత్రిమ కొవ్వు పదార్థాలు శరీరానికి స్వచ్ఛమైన నెయ్యి ఇచ్చే పోషకాలను అందించవు.

# నేరేడు పండ్లు తిని గింజలు పారేస్తున్నారా..
# వాటి వల్ల కలిగే లాభం తెలిస్తే పారేసినవి కూడా ఏరుకుంటారు



రోగనిరోధక శక్తిని పెంచడానికి అవసరమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే జామూన్ పండ్లు.ఇది మధుమేహ స్థాయిలను అదుపులో ఉంచడంలో కూడా సహాయపడుతుంది. ఈ పండ్లే కాదు తిన్న తర్వాత గింజలను కూడా అందుకు ఉపయోగించుకోవచ్చు. మధుమేహంతో బాధపడేవారిలో ఇన్సులిన్ స్థాయిలను అదుపులో ఉంచడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. ఆ ఆహారంలో నిర్దిష్టమైన పండ్లు, కూరగాయలను చేర్చుకోవడం అత్యంత ముఖ్యమని వైద్యులు నొక్కి చెబుతుంటారు. అటువంటి వాటిలో ఒకటి. జామూన్ ఒక కాలానుగుణంగా లభించే పండు. రోగనిరోధక శక్తిని పెంచే యాంటీఆక్సిడెంట్లు ఇందులో పుష్కలంగా ఉండటంతో పాటు, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా ఇది సహాయపడుతుంది. ఇది ఎలా పనిచేస్తుందో ఇప్పుడు చూద్దాం. మధుమేహంతో బాధపడేవారిలో ఇన్సులిన్ స్థాయిలను అదుపులో ఉంచడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. ఆ ఆహారంలో నిర్దిష్టమైన పండ్లు, కూరగాయలను చేర్చుకోవడం అత్యంత ముఖ్యమని వైద్యులు నొక్కి చెబుతుంటారు. అటువంటి వాటిలో ఒకటి. జామూన్ ఒక కాలానుగుణంగా లభించే పండు. రోగనిరోధక శక్తిని పెంచే యాంటీఆక్సిడెంట్లు ఇందులో పుష్కలంగా ఉండటంతో పాటు, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా ఇది సహాయపడుతుంది. ఇది ఎలా పనిచేస్తుందో ఇప్పుడు చూద్దాం. యునాని ఆయుర్వేద విధానాల ప్రకారం నేరేడు పండు వివిధ జీర్ణ సంబంధిత సమస్యలకు పరిష్కారాలను అందిస్తుంది. నేరేడు చెట్టు ఆకులు, బెరడు,గింజలు మధుమేహ నిరోధక గుణాలకు ప్రసిద్ధి చెందాయని అధ్యయనాలు ప్రత్యేకంగా నిరూపించాయి.సాంప్రదాయ ఆయుర్వేద వైద్యం ప్రకారం మధుమేహ నిరోధక గుణాన్ని ప్రదర్శించే ప్రధాన పదార్థం 'జాంబోలిన్' అనే సమ్మేళనం. ఇది నేరేడు గింజలలో లభిస్తుంది.ఇది ఒక రసాయన పదార్థం. అదేవిధంగా నేరేడు పండు చెట్టు బెరడు, గింజలు, ఆకుల నుంచి తీసిన సారం దీర్ఘకాలంలో రక్తంలోని చక్కెర స్థాయిలను , మూత్రంలోని చక్కెర పరిమాణాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని నిరూపితమైంది. నేరేడు పండు గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉండటం వల్ల దీనిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. అంతేకాకుండా నేరేడు పండులో ఉండే ఈ కీలక రసాయన సమ్మేళనాలు, ఆహారం ద్వారా తీసుకునే కార్బోహైడ్రేట్లు చక్కెరగా మారే ప్రక్రియను తగ్గిస్తాయి. ఇది రక్తప్రవాహంలోకి చక్కెర చేరే వేగాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. నేరేడు పండులో ఉండే పోషకాలు శరీరంలో ఇన్సులిన్ హార్మోన్ సమర్థవంతంగా పనిచేయడానికి సహాయపడతాయి. దీనివల్ల కణాలు చక్కెరను సులభంగా గ్రహించగలుగుతాయి. ఆల్కలాయిడ్స్ సమృద్ధిగా ఉండే నేరేడు గింజలను క్రమం తప్పకుండా తీసుకోవడం మంచిది.



# వర్షాకాలంలో ఈ 7 రకాల
# కూరగాయలు కొనే ముందు జాగ్రత్త..

సరిగ్గా ఉడికించని మాంసం, చేపలు లేదా కూరగాయలలో బద్దెపురుగు గుడ్లు ఉంటే అవి మానవ శరీరంలోకి ప్రవేశించవచ్చు. వర్షాకాలంలో ఏ కూరగాయలలో బద్దెపురుగులు ఎక్కువగా ఉంటాయి.మార్కెట్‌లో కూరగాయలు కొనేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. ఆరోగ్యంగా ఉండటానికి, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉండే ఆకుకూరలతో సహా తగినంత పండ్లు , కూరగాయలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అయితే వర్షాకాలంలో ఈ కూరగాయలలో వివిధ రకాల పరాన్నజీవులు , కీటకాల వంటి దాగి ఉన్న ప్రమాదాలు ఉండే అవకాశం ఉంది. కూరగాయలలో ఉండే పరాన్నజీవులను నాశనం చేయడానికి, వాటిని తినే ముందు వేడి నీటిలో ఉడికించాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. నోయిడాలోని మెట్రో హాస్పిటల్‌లో సీనియర్ న్యూరాలజిస్ట్ అయిన డాక్టర్ నీరజ్ కుమార్, టేప్‌వార్మ్ ఇన్ఫెక్షన్ అత్యధిక ప్రమాదం ఉన్న ఏడు కూరగాయలను గుర్తించారు. ఆ ఏడు కూరగాయలను తినే ముందు మీరు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలో తెలుసుకోండి. బీరకాయ: బీరకాయలో కనిపించే ఒక పరాన్నజీవి, సూక్ష్మ పరిమాణం నుండి ఒక వారం రోజుల్లోనే అంగుళం కంటే ఎక్కువ పొడవుకు పెరుగుతుంది. ఆహారం ద్వారా శరీరంలోకి ప్రవేశించే ఈ పురుగులు మెదడుకు చేరుకుంటాయి. అందుకే ఈ సీజన్‌లో బీరకాయ తినే ముందు.. కొనే ముందు జాగ్రత్తగా చూసుకోండి. దొండకాయ: ముఖ్యంగా కృత్రిమ ఎరువులు లేదా రసాయన పురుగుమందులను ఉపయోగించి పండించిన దొండకాయ గింజలలో బద్దెపురుగు గుడ్లు ఉండే అవకాశం ఉంది. కడగకుండా దొండకాయను తినడం వల్ల ఇన్ఫెక్షన్లు, కడుపులో అసౌకర్యం, తలనొప్పి, ఇతర శారీరక సమస్యలు తలెత్తవచ్చు. అంతేకాకుండా నాడీ సంబంధిత సమస్యలు కూడా రావచ్చు. వందలాది గుడ్లను పెడతాయి. వీటిని శుభ్రంగా కడగకుండా వండి తింటే తీవ్రమైన ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది. దీనివల్ల విరేచనాలు, వాంతులు, జీర్ణకోశ సంబంధిత సమస్యలు తలెత్తవచ్చు. కొన్ని సందర్భాల్లో నాడీ వ్యవస్థకు సంబంధించిన సమస్యలు కూడా రావచ్చు క్యాప్సికమ్: కూరగాయల్లో అత్యంత ఆకర్షణీయంగా కనిపించేవి క్యాప్సికమ్. పరాన్నజీవులు క్యాప్సికమ్ లోపల ఉన్న గింజల మధ్య గుడ్లు పెడతాయి. అందువల్ల వండే ముందు గింజలను పూర్తిగా తీసివేయాలి. లేదంటే అవి కడుపులోకి వెళ్లే అవకాశం ఉంది. వంకాయ: వంకాయలు టేప్‌వార్మ్‌లకు నిలయంగా ఉంటాయి. వంకాయను కోసిన తర్వాత అందులో పురుగులు కనిపిస్తే ఆ కూరగాయ మొత్తాన్ని పారవేయండి. వంకాయలలో కొన్ని పరాన్నజీవులు ఉంటాయని, అవి వండిన తర్వాత కూడా జీవిస్తాయని నిపుణులు చెబుతున్నారు. కాలిఫ్లవర్: కాలిఫ్లవర్‌లో తరచుగా కంటికి కనిపించని పురుగులు ఉండే అవకాశం ఉంది. వీటిని తిన్న తర్వాత ఈ పరాన్నజీవులు కండరాలు, కాలేయం, మెదడులోకి కూడా చేరి, ప్రాణాంతక సమస్యలకు దారితీయవచ్చు. కాబట్టి కాలిఫ్లవర్‌ను బాగా శుభ్రం చేసి వేడి నీటిలో ఉడికించాలి. ఆ తర్వాత కూర వండే ముందు ఆ నీటిని పారబోయాలి. వర్షాకాలంలో టేప్‌వార్మ్ సంక్రమణ, ప్రత్యేకించి 'న్యూరోసిస్టిసెర్కోసిస్' వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఇది లిటేనియా సోలియంలి అనే పంది టేప్‌వార్మ్ లార్వాల వల్ల కలిగే ఒక తీవ్రమైన మెదడు సంక్రమణ. టేప్‌వార్మ్ సంక్రమణలు వివిధ శారీరక సమస్యలకు దారితీయగలవని నిపుణులు హెచ్చరించారు.



# వీకెండ్‌లో రెస్టారెంట్ స్టైల్ స్నాక్..
# 20 నిమిషాల్లో రాజస్థాన్ ఫేమస్ వంటకం రెడీ



నోరూరించే ఘుమఘుమలు, కారంగా తగిలే రుచులు ఇష్టపడే ఆహార ప్రియులకు రాజస్థాన్ వంటకాలు ఎప్పుడూ ప్రత్యేకం. దైనందిన జీవితంలో లేదా ముఖ్యంగా మధ్యాహ్న భోజన సమయంలో, వారాంతాల్లో ఏదైనా కొత్తగా, కరకరలాడుతూ తినాలనిపిస్తే రాజస్థాన్ ప్రసిద్ధ 'కధి-కచోరీ'ని కచ్చితంగా రుచి చూడాల్సిందే. కచోరీ అనగానే మనకు సాధారణంగా బంగాళదుంప కూర గుర్తుకొస్తుంది. కానీ అజ్మీర్, రాజస్థాన్ లోని ఇతర ప్రాంతాల్లో దీనిని పుల్లగా, కారంగా ఉండే కధితో కలిపి ఉత్సాహంగా తింటారు. కరకరలాడే కచోరీకి, ఈ కారపు కూరకు ఉన్న అద్భుతమైన కలయిక ఒక్కసారి రుచి చూస్తే మళ్లీ మళ్లీ తినాలనిపించడం ఖాయం. ఇంటికి బంధువులు వచ్చినప్పుడు లేదా సెలవు రోజుల్లో ఇంట్లోనే ఈ అజ్మీర్ స్పెషల్ కధి-కచోరీని చాలా సులభంగా తయారు చేసుకోవచ్చు. దీని తయారీకి కావలసిన పదార్థాలు కూడా మన వంటగదిలో నిత్యం సులభంగా దొరికేవే. కచోరీ పిండి కోసం రెండు కప్పుల మైదా, మూడు టేబుల్ స్పూన్ల నెయ్యి, రుచికి సరిపడా ఉప్పు, తగినన్ని నీళ్లు, వేయించడానికి నూనె సిద్ధం చేసుకోవాలి. ఇక లోపల నింపే మసాలా కోసం అరకప్పు నానబెట్టిన పెసరపప్పు, సోంపు గింజలు, కారం పొడి, ధనియాల పొడి, ఇంగువ, ఉప్పు కొలతల ప్రకారం తీసుకోవాలి. కధి తయారీకి ఒక కప్పు పుల్లటి పెరుగు, రెండు టేబుల్ స్పూన్ల శనగపిండి, నాలుగు కప్పుల నీళ్లు, కాస్త పసుపు, తగినంత ఉప్పు అవసరం అవుతాయి. కధికి అదనపు రుచిని, సువాసనను తీసుకొచ్చే తాలింపు కోసం ఆవాలు, జీలకర్ర, మెంతులు, ఇంగువ, కరివేపాకు, ఎండు మిరపకాయలు సిద్ధంగా ఉంచుకోవాలి. ఈ పక్కా కొలతలతో, స్వచ్ఛమైన పదార్థాలతో తయారు చేసిన కధి-కచోరీ అద్భుతమైన రుచితో పాటు అచ్చమైన సాంప్రదాయ రాజస్థానీ అనుభూతిని మన ఇంట్లోనే పంచుతుంది. ముందుగా ఒక పాత్రలో మైదాపిండి తీసుకుని అందులో నెయ్యి, ఉప్పు వేసి బాగా కలపాలి. ఆ తర్వాత కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ గట్టి పిండి ముద్దలా కలుపుకోవాలి. ఈ పిండి బాగా నానేందుకు మూతపెట్టి కనీసం 20 నిమిషాలు పక్కన ఉంచాలి. ఆ తర్వాత నానబెట్టిన పెసరపప్పును నీళ్లు లేకుండా కరకరలాడేలా బరకగా రుబ్బుకోవాలి. స్టవ్ వెలిగించి బాణలిలో నూనె వేడి చేసి ఇంగువ, సోంపు గింజలు వేయించాలి. వాటి సువాసన రాగానే రుబ్బిన పెసరపప్పు, ధనియాల పొడి, కారం, ఉప్పు వేసి ఐదు నుంచి ఏడు నిమిషాల పాటు పచ్చివాసన పోయేలా వేయించి చల్లారనివ్వాలి. ముందుగా కలిపి పెట్టుకున్న మైదా పిండితో చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి. వాటిలో చల్లారిన పెసరపప్పు మసాలాను నింపి, వేయించేటప్పుడు ఎక్కడా పగుళ్లు రాకుండా, బయటకు రాకుండా గట్టిగా మూసివేయాలి. బాణలిలో నూనె వేడి చేసి, ఈ కచోరీలను తక్కువ మంటపై దోరగా, బంగారు రంగులోకి మారి కరకరలాడేలా వేయించుకోవాలి. కధి తయారీ కోసం మరో గిన్నెలో పెరుగు, శనగపిండి, పసుపు, ఉప్పు, నీళ్లు వేసి ఉండలు కట్టకుండా మెత్తగా గిలకొట్టాలి. ఈ మిశ్రమాన్ని స్టవ్ పై పెట్టి నిరంతరం కలుపుతూ, సుమారు 20 నిమిషాల పాటు సన్నని మంట మీద చిక్కబడి, రుచికరంగా మారేవరకు ఉడికించాలి. రాజస్థానీ కధి-కచోరీ తయారీలో చివరి దశగా కధికి తాలింపు వేయడం చాలా ముఖ్యం. చిన్న బాణలిలో నూనె వేడి చేసి ఆవాలు, జీలకర్ర, మెంతులు, ఇంగువ, కరివేపాకు, ఎండు మిరపకాయలు వేసి తాలింపు సిద్ధం చేయాలి. దీనిని వెంటనే ఉడుకుతున్న కధిలో కలిపి తాలింపు వాసన పూర్తిగా పట్టేలా మరో రెండు మూడు నిమిషాలు సన్నని మంటపై ఉంచాలి.

